ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
5
శనివారం, 31 ఆగస్టు 2024





పెదవాగు ప్రాజెక్టుకు
శాశ్వత నిర్మాణాలు

- వచ్చే వానాకాలం సీజన్‌కల్లా పూర్తి
- గోదావరి రివర్ బోర్డు, ఏపీ, తెలంగాణ అధికారులతో తుమ్మల చర్చలు

అశ్వారావుపేట, ఆగస్టు 30: వచ్చే సీజన్ ప్రారంభం నాటికి అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టుకు శాశ్వత నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు సాగు నీరందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పెదవాగు ప్రాజెక్టుకు గండిపడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిన సంఘటన అందరికి తెలిసిందే. గండిపడిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఈ సీజన్‌లో తెలంగాణ రైతులకు సత్వరమే మేలు జరిగి పంటలు పండించేందుకు గాను రూ.3 కోట్లు వెచ్చించి ప్రాజెక్టులోపల రింగ్‌బండ్‌ను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ఇది ఈ సీజన్ వరకు పంటలకు ఇబ్బంది లేకుండా ఉపయోగపడుతుందన్నారు. శాశ్వత నిర్మాణం కోసం గోదావరి రివర్ బోర్డు చైర్మన్‌తో మాట్లాడటం జరిగిందని, అలానే తెలంగాణ, ఏపీ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే అంచనాలు తయారు చేయాలని సూచించడం జరిగిందని తెలిపారు.

ప్రాజెక్టు నీరు నిల్వ సామర్థ్యం పెంచాలని, భారీగా వచ్చే వరదను తట్టుకునేలా, కట్ట పటిష్టం, కాలువలు, తూములు, అక్విడేట్‌లను పటిష్టం చేయాలని, భవిష్యత్‌లో వచ్చే భారీ వరదలను తట్టుకునేలా పటిష్టంగా నిర్మాణాలు చేపట్టే విధంగా అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. కొద్దిరోజుల్లోనే ఈ ప్రాజెక్టు శాశ్వత నిర్మాణాలకు గోదావరి రివర్ బోర్డు, ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి మంజూరు వచ్చేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, పెదవాగు ప్రాజెక్టు నిర్మాణాల పనులు చేపట్టడం ద్వారా ఇటు తెలంగాణ, అటు ఏపీలోని 16 వేల ఎకరాల ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు డయల్ యువర్ ఆర్‌ఎం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఆగస్టు 30: ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఏడు బస్ డిపోలలో నెలకొన్న ప్రయాణికుల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై శనివారం డయల్ యువర్ రీజనల్ మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆర్‌ఎం సరిరాం తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 99592 25953 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు, సలహాలు తెలపాలని సూచించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించేందుకు శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్‌కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 9959225958 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఎం తెలిపారు.

10లోపు నివేదికలు ఇవ్వకుంటే చర్యలు

- ఐటీడీఏ పీవో బి రాహుల్



భద్రాచలం, ఆగస్టు 30: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద చేపట్టి పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల వివరాలు తప్పులు లేకుండా నివేదికలు తయారుచేసి సెప్టెంబరు 10 లోపు అందించాలని సంబంధిత అధికారులను ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే డీఈలపై శాఖాపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ఇంజనీరింగ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న జీపీఎస్ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడానికి చేపట్టిన పనులు బాధ్యతతో సంబంధిత అధికారులు పూర్తి చేయడం పట్ల ఆయన వారిని అభినందించారు.

ఎదురుచూపులు..

బిల్లుల చెల్లింపులు ఎప్పుడో!?



ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద కోట్లాది రూపాయల పనులు

- సొంత డబ్బులు వెచ్చించిన సర్పంచ్‌లు
- ఆర్నెల్ల క్రితం ముగిసిన పదవీకాలం
- నెలలు గడుస్తుండటంతో తాజా మాజీల్లో ఆందోళన
- కాంట్రాక్టర్లదీ అదే పరిస్థితి
- సర్కారు సానుకూల స్పందనపై ఆశలు
- కొత్త పాలకవర్గాల ఎన్నికలకు కసరత్తు జరుగుతుండటంతో అయోమయం

వివిధ పథకాల కింద గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు ఇంకా పెండింగ్‌లోనే మూలుగుతున్నాయి. ప్రధానంగా వివిధ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. అనేకమంది సొంత డబ్బులను వెచ్చించారు. వారి పదవీకాలం ముగియడంతో ఆర్నెల్ల క్రితం మాజీలుగా మారిపోయారు. ఇప్పుడు తమ బిల్లులు ఎప్పుడు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందా.. లేదా అనే సందేహంలో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ పథకాల కింద కోట్లాది రూపాయలతో పనులు జరిగాయి.

ఖమ్మం జిల్లా పరిధిలో 589 పంచాయతీలు, భద్రాద్రి కొత్తగూడెంలో 484 పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీలు, అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగా ఉన్న భవనాల పూర్తి, శ్మశానవాటికలు, క్రీడా మైదానాలు, తాగునీటి పైపులైన్లతోపాటు ప్రతి గ్రామపంచాయతీలో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయి.

ఖమ్మం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఖమ్మం పంచాయతీరాజ్ డివిజన్ పరిధిలోనే ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.42 కోట్లు, ఎస్‌డీఎఫ్ కింద రూ.32 కోట్ల విలువైన పనులు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సత్తుపల్లి డివిజన్ పరిధిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.9కోట్లు ఎస్‌డీఎఫ్ కింద రూ.10 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద సుమారు రూ.30 కోట్లు, ఎస్‌డీఎఫ్ కింద సుమారు రూ.10 కోట్ల వరకు పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గత పంచాయతీ సర్పంచ్‌ల పాలక కమిటీలు ఈ పనులు నిర్వహించగా, కొన్ని పంచాయతీల్లో బిల్లులు కాగా ఇంకా కోట్లాది రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద మెటీరియల్ కాంపొండ్ పేరుతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, కాంపౌండ్ వాల్స్ స్కూల్, అంగన్‌వాడీ భవనాలు, ఇతర నిర్మాణ పనులు చేపట్టారు. వీటికి సంబంధించి బిల్లులు కాలేదు. పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఏడు నెలలు కావస్తున్నది. కొందరు సర్పంచ్‌లు తమ పదవీకాలంలో అప్పులు చేసి నిర్మాణాలు చేపట్టారు. ఇప్పుడు మాజీలు కావడంతో బిల్లులు తీసుకోవడం ఇబ్బందిగా మారింది. సర్పంచ్‌ల ఆదేశాలతో నామినేటెడ్ పనులను కొందరు చోటా మోటా కాంట్రాక్టర్లు ఆయా పంచాయతీల్లో చేపట్టారు. వారు కూడా వడ్డీలకు తెచ్చి పెట్టుబడులు పెట్టారు. బిల్లులు రాకపోవడంతో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఉదాహరణకు ఏన్కూరు మేజర్ పంచాయతీకి సంబంధించి రూ.50 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

కారేపల్లి మండలం బాజ్యాతండా పంచాయతీలో రూ.40 లక్షల బిల్లులు, కారేపల్లి మండల పంచాయతీలో రూ.6.30 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీలో రూ.1.50 కోట్లు, పెనుబల్లి పంచాయతీలో రూ.25లక్షలు, వీఎంబంజరలో రూ.10 లక్షలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మధిర మండలం సిరిపురంలో పలు రోడ్లు, కల్వర్టులకు సంబంధించి రూ.8 లక్షలు, కంభంపాడు పంచాయతీలో రూ.7 లక్షలు బిల్లులు రావాల్సి ఉంది. దెందుకూరు పంచాయతీలో రూ.44 లక్షలు, కొణిజర్ల మండల కేంద్ర పంచాయతీలో రూ.60 లక్షలు, తనికెళ్ల పంచాయతీలో రూ.12 లక్షలు, కల్లూరు పంచాయతీలో రూ.2కోట్ల వరకు బిల్లులు రావాల్సి ఉంది. ముదిగొండ మేజర్ పంచాయతీలో రూ22లక్షలు చొప్పన బిల్లులు బకాయిలున్నాయి. ఇలా ప్రతి మండలంలోని పంచాయతీల్లో లక్షలాది రూపాయల బిల్లుల బకాయిలు చెల్లించాల్సి ఉంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో సమితి సింగారంలో రూ.25 లక్షలు, కూనవరం పంచాయతీలో రూ.20 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

బూర్గంపాడు మండలంలోని బూర్గంపాడు పంచాయతీలో రూ.11 లక్షలు, నాగినేనిప్రోలు పంచాయతీలో రూ.6 లక్షలు, ఆళ్లపల్లి పంచాయతీలో రూ.5 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. మండల కేంద్రం టేకులపల్లి పంచాయతీలో రూ.7 లక్షలు, గోల్యాతండా పంచాయతీలో రూ.8 లక్షలు, మద్రాస్‌తండా రూ.8లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి.

పాల్వంచ రూరల్ మండలంలో సుమారు రూ.54 లక్షలు పెండింగ్ బిల్లులున్నాయి. దమ్మపేట మండలం మల్కారం పంచాయతీలో రూ.20 లక్షలు, పినపాక మండలంలోని జానంపేట పంచాయతీలో రూ.35 లక్షలు, పోట్లపల్లి పంచాయతీలో రు.8క్షలలు పెండింగ్‌లో ఉన్నాయి. ములకలపల్లి మండలంలోని ములకలపల్లి పంచాయతీలో రూ.11 లక్షలు, జగన్నాథపురం పంచాయతీలో రూ.9లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. జూలూరుపాడు మండలంలో పలు పంచాయతీల్లో రూ.40లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీలో రూ.14 లక్షలు, చర్లపంచాయతీలో రూ.30 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. చుంచుపల్లి మండలంలో విద్యానగర్ కాలనీ పంచాయతీలో రూ.22 లక్షలు, రామాంజనేయాకాలనీ పంచాయతీలో రూ.8 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి.

ఆందోళన

ఉమ్మడి జిల్లాలో ప్రతి మండలంలోని పంచాయతీల్లోను లక్షలాదిరూపాయల బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఈ పనులన్నీ తాజా మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. కొందరు సర్పంచ్‌లే నేరుగా పనులు నిర్వహించగా కొందరు చోటామోటా కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేపించారు. నిధుల కోసం వారు ఆశతో ఎదురుచూస్తున్నారు. మళ్లీ పంచాయతీ ఎన్నికల సమయం కూడా రాబోతుంది. కొత్త పాలకవర్గాలు వస్తే తమ పనులు, బిల్లులకు సంబంధించి ఎక్కడ చెల్లింపులకు బ్రేక్ పడుతుందోనన్న భయం తాజా మాజీల్లో కనిపిస్తున్నది.



సుజాతనగర్‌లో మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి

అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి

- ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం

6



ఖమ్మంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

గణపతి ఉత్సవాలకు సకల ఏర్పాట్లు

- అన్నిశాఖల వారు సమన్వయంతో వ్యవహరించాలి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

6

పంచాయతీల్లో ఓటర్ల
జాబితాపై కసరత్తు

ఖమ్మం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణను దృష్టిలో పెట్టుకుని ఆయా పంచాయతీల్లో ఓటర్ల జాబితాపై కసరత్తు చేపట్టబోతుంది. వార్డు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధంచేసి మార్పులు, చేర్పులకు శ్రీకారం చుట్టబోతుంది. అందులో భాగంగా వచ్చే నెల 6న గ్రామపంచాయతీల్లో ఓటర్ల జాబితా వార్డుల వారీగా ప్రదర్శన, జిల్లస్థాయిలో వచ్చేనెల 9న రాజకీయ పార్టీలతో సమావేశం, 10న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఎంపీడీవోల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబోతున్నారు. వచ్చే నెల 21న ఓటర్ల తుదిజాబితా ప్రచురించనున్నారు. జిల్లాలో 589 పంచాయతీల్లో 5398వార్డులకు సంబంధించి ఓటర్ల జాబితా కసరత్తు చేయబోతున్నారు. భద్రాద్రి జిల్లాలో 484పంచాయతీలకు 4314వార్డులకు సంబంధించి కూడా ఓటర్ల జాబితా కసరత్తు చేయనున్నారు. అనంతరం ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వాహణ షెడ్యూల్ ప్రకటిస్తే అందుకు అనుగుణంగా పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం లేకపోలేదు.



గూగుల్ మ్యాప్‌ను నమ్మి...
దారి తప్పిన లారీ

ఆళ్లపల్లి, ఆగస్టు 30: మర్కోడు- రేగళ్ల మధ్య అడవిలో దారి లేదని తెలియక ఓ లారీ డ్రైవర్ గూగుల్ మ్యాప్ చూస్తూ వచ్చి గురువారం అర్ధరాత్రి రేగళ్ల అడవిలో ఇరుక్కుపోయాడు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ నుంచి తెలంగాణలోని ములుగు జిల్లా, మంగపేట మండలం, రాజ్‌పేటకు వస్తున్న ఎరువుల (యూరియా)లారీ డ్రైవర్ తల్లాడ నుంచి కొత్తగూడెం, మణుగూరు ద్వారా రాజ్‌పేటకు చేరుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో డ్రైవర్ గూగుల్ మ్యాప్ చూడటంలో ఆళ్లపల్లి మండలం, మర్కోడు మీదుగా, కరకగూడెం మండలం, రేగళ్ల నుంచి రాజ్‌పేటకు తక్కువ కిలోమీటర్లతో దారి చూపించడంతో డ్రైవర్ ఈ మార్గం ఎంచుకున్నాడు. ఈ క్రమంలో మర్కోడు- రేగళ్ల మధ్య 14 కిలోమీటర్లు అడవిమార్గం, ఒర్రెలు, వాగులు, గుట్టలబాట, దారిలేదని తెలియక రేగళ్ల అడవిలోకి వచ్చిన లారీ ఒక చోట ఒర్రె దగ్గర, బురదలో ఇరుక్కుంది. లారీ బయటకు తీసేందుకు చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ లారీ బయటకు రాలేదు. శుక్రవారం ఉదయం డ్రైవర్ అటుగా వస్తున్న కొందరి ద్వారా దారిలేదని తెలుసుకున్నాడు. అనంతరం ఎక్స్‌కవేటర్ ద్వారా లారీని బయటకు తీశారు. అడవిలో లారీ వెనుతిరిగేందుకు చెట్లు అడ్డురావడంతో 5 కిలోమీటర్లు డ్రైవర్ అరిగోస పడుతూ రివర్స్‌లో వచ్చాడు.

గణేష్ నవరాత్రులను
ప్రశాంతంగా నిర్వహించాలి

- మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి..
- భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజ్



కొత్తగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను జిల్లా పోలీస్‌శాఖ తరఫున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర సమాచారం పోలీస్‌శాఖకు తెలియజేయాలన్నారు. మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటుచేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్‌శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలన్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డిజేలను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వలంటీర్ ఉండేవిధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాల్లో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతోపాటు వలంటీర్లను నియమించాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవించినపుపడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్ళు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. మండపాల్లో ఏదైన అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే తక్షణమే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

కన్నబిడ్డలను హతమార్చిన
కసాయికి యావజ్జీవం



- భార్యపై కోపంతో అఘాయిత్యం
- ఏడాది క్రితం రాయపట్నంలో ఘటన
- సంచలన తీర్పునిచ్చిన సత్తుపల్లి న్యాయాధికారి

సత్తుపల్లి రూరల్ /మధిర రూరల్, ఆగస్టు 30: రక్తం పంచుకొని పుట్టిన పిల్లలనే గొంతునులిమి కడతేర్చిన తండ్రికి యావజ్జీవ శిక్ష విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి మారగాని శ్రీనివాస్ శుక్రవారం సంచలన తీర్పు ఇచ్చారు. సత్తుపల్లి కోర్టు పర్యవేక్షణాధికారి బోయినపల్లి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మధిర మండలం రాయపట్నంకు చెందిన పార్శపు శివరామ్‌గోపాల్ గతేడాది జూలై 10న కుమారుడు రామకృష్ణ (7), కుమార్తె (6)లను అత్యంత పాశవికంగా గొంతు నులిమి హత్యచేసి గోనెసంచుల్లో కుక్కి ఇంట్లోనే వదిలి వెళ్లాడు. అదేరోజు శివరామ్‌గోపాల్ భార్య మార్తమ్మ మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ మధు కేసు నమోదుచేయగా అప్పటి ట్రైనీ ఐపీఎస్ అవినాష్‌కుమార్ విచారణ చేపట్టారు. 36మందిని సాక్షులను విచారించిన న్యాయాధికారి శ్రీనివాస్ కేసులో 302, 498 సెక్షన్లతో శివరామ్‌గోపాల్‌కు యావజ్జీవ శిక్ష, రూ.1000, రూ.500చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఎస్‌కే.అబ్దుల్‌భాషా వాదించగా కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్వీ రామారావు, హెచ్‌జీ బుద్దా శ్రీనివాసరావు సహకరించారు.

ఆ రోజు ఏం జరిగిందంటే...

మధిర మండలం రాయపట్నం గ్రామంలోని ఎస్సీకాలనీకి చెందిన పార్శపు శివరామ్‌గోపాల్ తొమ్మిదేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన మార్తమ్మను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి రామకృష్ణ(7), ఆరాధ్య(5)ఉన్నారు. చిన్నారులు రామకృష్ణ మూడో తరగతి, ఆరాధ్య ఒకటో తరగతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో భార్య ఊళ్లోనే ఉన్న తన పుట్టింటికి వెళ్లింది. గతేడాది జూలై పదో తేదీన సాయంత్రం సమయంలో పాఠశాల వదిలిపెట్టిన తర్వాత పిల్లలు ఇద్దరిని శివరామ్‌గోపాల్ తన ఇంటికి తీసుకువెళ్లాడు. శివరామ్‌గోపాల్ తల్లి ఇంట్లో లేదు. ఇంటికి తీసుకువెళ్లిన పిల్లలిద్దరిని గొంతు నులిమి చంపి దుప్పట్లో చుట్టి లోపలి తలుపునకు బీరువా అడ్డుపెట్టి పరారయ్యాడు. సాయంత్రం ఆరుగంటలు కావస్తున్నా స్కూల్ నుంచి పిల్లలు ఇంటికి రాకపోవడంతో పుట్టింటి వద్దనున్న భార్య మార్తమ్మ కంగారుపడుతూ స్థానిక కాలనీలో తిరుగుతూ తన పిల్లలు కన్పించారా అంటూ వాకబు చేసింది. శివరామ్‌గోపాల్ పిల్లలను తన ఇంటికి తీసుకువెళ్లాడని చూసిన స్థానికులు తెలిపారు. దీంతో ఆమె ఇంటికి వెళ్లి చూడగా పిల్లలిద్దరూ చనిపోయి దుప్పట్లో చుట్టి నిర్జీవంగా కన్పించారు.

తన భార్యతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని..

- తండ్రిని చంపిన కొడుకు..
- పాల్వంచలో వీడిన మిస్టరీ
- అరెస్టు చేసిన పోలీసులు

7

వివాదాల సుడిలో సింగరేణి నిఘా

అవినీతి, అక్రమాలను, దోపిడీలను అరికట్టడానికి సింగరేణిలో ఏర్పాటుచేసిన విజిలెన్స్ తీరు అలంకార ప్రాయంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మెడికల్ అన్‌ఫిట్స్, డిపెండెంట్ ఉద్యోగాలు, బదిలీల్లో లక్షలాది రూపాయాలు దండుకుంటున్న కొందరు కార్మిక నాయకులు, అధికారులు, దళారులను పట్టించుకోకుండా కింది స్థాయి కార్మికులు, అధికారులపై వేధింపులకే విజిలెన్స్ అధికారులు పరిమితమవుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జయ్‌పుర్ సింగరేణి కాలరీస్ పవర్ ప్లాంట్‌లో ఎస్ఈగా పనిచేస్తున్న కిరీటి అనే యువ ఇంజనీర్ అధికారులు మోపుతున్న పనిభారం, విజిలెన్స్ అధికారుల వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజిలెన్స్ పనితీరుకు అద్దం పట్టినట్లయింది.

- దిగువస్థాయి ఉద్యోగులు, కార్మికులతోనే విజిలెన్స్ విభాగం
- ఉన్నతాధికారుల అక్రమాలపై కన్నెత్తి చూడని వైనం
- చిన్న చిన్న విషయాలపై విచారణలతో కార్మికులకు నష్టం
- విజిలెన్స్ విచారణల అసరాగా లక్షలు దండుకుంటున్న దళారులు
- ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విజిలెన్స్ విభాగం ఏర్పాటు చేయాలంటున్న కార్మికులు

ఇల్లెందు, ఆగస్టు 30: గోరంతను కొండంతలుగా చూపటం, కొండంత అవినీతి, అక్రమాలను రెప్పపాటులో కొట్టివేయటం వంటి చర్యలకు సింగరేణి విజిలెన్స్ విభాగం పెట్టింది పేరుగా ప్రచారం సాగుతోంది. గోదావరిఖని 5 ఇంక్లైన్‌లో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న మల్లారెడ్డి అనే కార్మికుడు తన కుమారుడు మహేశ్వర్ రెడ్డికి డిపెండెంట్ ఉద్యోగం ఇవ్వాలని దరఖాస్తు పెట్టాడు. అయితే రికార్డుల్లో మల్లారెడ్డి చిన్న కుమారుడి పేరు చివరన తండ్రి మాదిరిగా రెడ్డి లేదన్న కారణంతో పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు విజిలెన్స్ విచారణకు అదేశించారు. వాస్తవానికి మల్లారెడ్డి చిన్న కుమారుడు చనిపోయాడు. కానీ చనిపోయిన కుమారుడి పేరుకు సైతం చివరకు రెడ్డి లేదన్న కారణంతో గత రెండేళ్లుగా విజిలెన్స్ అధికారులు విచారణలు జరుపుతున్నారు. ఫలితంగా ఆ కుటుంబం ఉద్యోగ సర్వీస్‌ను కోల్పోవడమే కాకుండా అసలు డిపెండెంట్ ఉద్యోగం వస్తుందో.. లేదో తెలియని అయోమయంలో కూరుకపోయింది.

సంతానం లేకుంటే దత్తత కుమారులకు సైతం డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ కల్పించాలన్న నిబంధనలున్నాయి. భూపాలపల్లిలో పనిచేస్తున్న శంకరయ్య అనే కార్మికుడు మెడికల్ అన్‌ఫిట్ కాబడి తన దత్త పుత్రుడికి డిపెండెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరాడు. చట్ట ప్రకారం దత్తత పత్రాలు, సింగరేణిలో విద్యా సంస్థల్లో తండ్రిగా, కుమారుడిగా నమోదైన పత్రాలు సమర్పించినప్పటికి దత్త పుత్రడికి ఉద్యోగం ఇవ్వకుండా గత రెండేళ్లుగా విజిలెన్స్ విచారణల పేరిట నిలిపివేశారు.

స్వల్ప విషయాలను సైతం విజిలెన్స్ విచారణలకు అప్పగిస్తుండటంతో దళారులు రంగప్రవేశం చేసి కార్మిక కుటుంబాల నుంచి లక్షలాది రూపాయాలు దండుకుంటున్నారు. సింగరేణిలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులకు సహజంగానే రెండు పేర్లు చలామణిలో ఉన్నాయి. గ్రామాల్లో వారసత్వ ఆస్తులు, తల్లీదండ్రుల పెట్టిన పేర్లు సింగరేణి ఉద్యోగాల్లో మరో పేరు ఉన్న కార్మికులు అనేక మంది ఉన్నారు. అలియాస్ పేర్లను సవరించటానికి గత ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి నేటికి కార్యరూపం దాల్చలేదు. అయితే గిట్టని వారి ఫిర్యాదుల మూలంగా మారు పేర్లతో బోగస్ ఉద్యోగాలు చేస్తున్నారంటూ విజిలెన్స్ అధికారుల విచారణలు కార్మిక కుటుంబాలను బెంబేలెత్తిస్తున్నాయి. డిపెండెంట్ ఉద్యోగాల్లో పిల్లల పేర్లు, ఇంటి పేర్లు పీఎంతః రికార్డుల్లో వేర్వేరుగా నమోదు కావటంతో విజిలెన్స్ విచారణల పేరిట కార్మిక కుటుంబాలు తల్లడిల్లుతున్నాయి. అంతేకాక సీఎంపీఎఫ్‌లో తప్పుడు డాక్యుమెంట్లతో రుణాలు పొందటం, అక్రమాలు చోటుచేసుకున్నప్పటికి దళారులపై చర్యలు తీసుకోకుండా విజిలెన్స్ కార్మికులపైనే వేధింపులకు పాల్పడుతున్న ఆరోపణలున్నాయి.

మెడికల్ అన్‌ఫిట్‌ల దందా

అనారోగ్యాల భారిన పడి కార్మికులు మెడికల్ అన్‌ఫిట్‌కు గురైతే వారి పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగం కల్పించే విధానం అమలులో ఉంది. అయితె ఈ మెడికల్ అన్‌ఫిట్‌లు పొందటానికి దళారులు కొందరు కార్మిక నాయకులు మరి కొందరు అధికారులు ఇంకొందరు వైద్యులు కార్మికుల నుండి కోట్లాది రూపాయాలు దండుకుంటున్నారు. ఈ దందాలపై విజిలెన్స్ విభాగం కన్నెత్తి చూడటం లేదు. గత 8 ఏళ్లుగా ఆరోగ్యంగా ఉన్న వందలాది మంది కార్మికులు మెడికల్ అన్‌ఫిట్ కావటం, అనారోగ్యంతో గుండె సంబంధిత శస్త్ర చికిత్సలతో బాడపడుతున్న వారు అన్‌ఫిట్ కాకపోవటంతో కాసులే కీలక పాత్ర పోషిస్తున్నాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఒక్కో మెడికల్ అన్‌ఫిట్ కేసుకు దళారులు కార్మికుల నుండి రూ. 6 లక్షల చొప్పున పిండుకుంటున్నారు. ఇలాంటి వ్యవహారాలు గొడవలుగా మారుతున్నాయి. ఈ తరహా ఘటనల్లో బెల్లంపల్లి, మంచిర్యాల, శ్రీరాంపూర్, గోదావరిఖని ఏరియాల్లో అనేక మందిని పోలీసులు అరెస్టు చేశారు. భూపాలపల్లిలో ఒక మైనింగ్ సర్దార్ మెడికల్ అన్‌ఫిట్ల కోసం ఒక దళారికి మధ్యవర్తిగా ఉండి లక్షలాది రూపాయలు ఇప్పించి బాధితుల వత్తిడితో దళారి నుండి తిరిగి వసూలు చేయలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దందాల్లో కార్మిక నాయకులు మొదలుకొని అధికార పార్టీల ప్రముఖ నాయకులకు సంబంధాలు ఉన్నట్లు వెల్లడైనప్పటికి విజిలెన్స్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవటం తీవిమర్శలకు తావిచ్చింది.

క్లరికల్ ఉద్యోగాల నియామకాల్లో సైతం బోగస్ హల్‌టికెట్లతో, కొందరు నకిలీలతో పరీక్షలు రాయించటం వెలుగులోకి రాగా రాత పరీక్ష రద్దు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికి గతంలో అధికార పార్టీకి చెందిన ఓ మహిళా నేత వత్తిడితో లక్షలాది రూపాయాలు చేతులు మారటంతో అదే పరీక్ష ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు జరిపించారు. భూపాలపల్లిలో మెడికల్ దందాలో గుర్తింపు సంఘం మహిళా నాయకురాలు ఒకరు కోట్లాది రూపాయాలు మెడికల్ దందాలో వసూలు చేయగా ఆమెను మొక్కుబడిగా మణుగూరుకు బదిలీ చేశారు. కాగా మధ్యవర్తిగా ఉండి ఆమెకు డబ్బులు ఇప్పించిన కార్మికుడిపై తీవ్ర వేధింపులకు గురిచేసి బెల్లంపల్లికి బదిలీ చేయగా అతను ఆత్మహత్యకు పాల్పడటం గమనార్హం.

ఇల్లెందులోని 21 ఇంక్లైన్‌లో క్రెడిట్ కో-ఆపరేటీవ్ సొసైటీలో ఏకంగా గని అధికారులే బినామి పేర్లతో కార్మికుల సొమ్మును రూ.1.16 కోట్లు కొల్లగొట్టినట్లు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. కార్మికుల సంతకాలు ఫోర్జరీలు చేయటం, డబ్బులు స్వాహా చేస్తున్న సింగరేణి విజిలెన్స్ విభాగం మాత్రం ఈ దందాను ముందుగా గుర్తించలేకపోయింది.



విజిలెన్స్ విభాగం ప్రక్షాళన జరిగేనా..?

సింగరేణీలో సంస్థలో పనిచేసే ఉద్యోగులు, అధికారులు, ఎస్అండ్‌పీసీ సిబ్బందితో విజిలెన్స్ విభాగం నిర్వహిస్తుండటంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ఉద్యోగులు తమపై స్థాయి అధికారుల వద్దనే నిన్నటి దాక విధులు నిర్వర్తించటం, రేపు విజిలెన్స్ విభాగం నుండి బదిలీ చేస్తే తిరిగి తమ ఉన్నతాధికారుల వద్దనే విధులు నిర్వర్తించాల్సి ఉండటంతో సింగరేణీలో విజిలెన్స్‌లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు పై స్థాయి అధికారుల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. వారి కనుసన్నల్లో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ కార్మికులపై మాత్రం చర్యలకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అంతేకాక సింగరేణీ విజిలెన్స్ విభాగం సైతం డెరెక్టర్ (పా) పర్యవేక్షణలోనే ఉంటోంది. కీలకమైన డైరెక్టర్ (పా) సింగరేణీలో అన్నిరకాల వ్యవహారాలపై దృష్టి సారించటం సిబ్బంది, పాలన సంక్షేమం, బదిలీలు లాంటి అన్ని అంశాలు పరిశీలించి ఉండాల్సి ఉండటంతో పనిభారం సైతం తీవ్రంగా ఉండటంతో విజిలెన్స్ అధికారుల పనితీరును పూర్తి స్థాయిలో పర్యవేక్షించటం లేదన్న విమర్శలున్నాయి.

ఎక్కువగా అధికారులపై ఫిర్యాదులు బదిలీల్లో నియామకాలు, మెడికల్ దందాలపై వస్తుంటాయి. ఇవన్నీ కూడా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అంశాలే కావటం, విజిలెన్స్‌పై పర్యవేక్షణ సైతం పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులకే కట్టబెట్టడంతో విజిలెన్స్ నివేధిక డొల్లతనాన్ని, పారదర్శకతను విజిలెన్స్ వైఫల్యాలను ఎత్తిచూపుతన్నాయి. అన్ని ప్రభుత్వ సంస్థల్లో ఐపీఎస్ స్థాయి ఉన్నతాధికారులు ఇతర పోలీస్ అధికారులతో విజిలెన్స్ విభాగాలు ఏర్పాటు అవుతుండగా.. లక్షల కోట్ల టర్నోవర్‌తో సాగుతున్న సింగరేణి కాలరీస్‌లో స్వతంత్ర్య ప్రతిపత్తితో పోలీస్ అధికారుల పర్యవేక్షణలో విజిలెన్స్ విభాగం లేకపోవటం చర్చనీయాంశమైంది.

స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఐపీఎస్ స్థాయి అధికారులతో విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయటం మూలంగా కొంత మేరకైన సంస్థలో అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు అరికట్టవచ్చన్న భావన సర్వత్రా వ్యక్తమవుతుంది.



దంచికొట్టిన వాన

బోనకల్లులో 6.92, మధిరలో 3.44 సెం.మీ వర్షపాతం

ఖమ్మం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో వర్షం దంచికొట్టింది. ఖమ్మం నగరంతోపాటు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉదయంనుంచి చిరుజల్లులు పడగా ముసురు వాతావరణం కొనసాగింది. ఖమ్మం జిల్లాలో సగటున 1.06సెం.మీ వర్షపాతం నమోదు కాగా.. బోనకల్లు మండలంలో అత్యధికంగా 6.92సెంమీ, మధిరలో 3.44సెంమీ వర్షపాతం నమోదైంది. ఖమ్మంరూరల్ మండలంలో 1.82, తిరుమలాయపాలెంలో 1.74, ముదిగొండలో 1.54, ఎర్రుపాలెంలో 1.52, ఖమ్మం అర్బన్‌లో 1.42, కూసమంచిలో 1.18, చింతకాని మండలంలో 1.08 సెం.మీ వర్షపాతం నమోదైంది. కాగా రానున్న నాలుగు రోజులు కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ నివేదిక ఇచ్చింది.

చెరుకూరికి ఉత్తమరైతు అవార్డు

రఘునాథపాలెం, ఆగస్టు 30: సేంద్రియ సేద్యంతో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన చెరుకూరి రామారావుకు మరో అవార్డు లభించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో సెప్టెంబరు 3న రైతు చెరుకూరి రామారావు అవార్డును అందుకోనున్నారు.

గణపతి ఉత్సవాలకు సకల ఏర్పాట్లు

అధికారులతో సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 30: వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ హిత మట్టి గణేషులు ప్రతిష్ఠించేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. పీవోపీ విగ్రహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలన్నారు.

మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పారిశుద్యం, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకొనేలా కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని, నిమజ్జనం సంబంధించి నిర్దేశించిన ప్రదేశాలలో పూర్తి స్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం తాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్‌లను, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రాంగానికి అందించాలని మత్స్య శాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు, ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద, అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పండుగ, నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల మరమ్మతులు చేయించాలని, విద్యుత్ వైర్లు వేలాడకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.

కమిటీ సభ్యులు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, మండపాలలో గణేష్ ప్రతిమను ప్రతిష్ఠించే సమయంలో పోలీసుశాఖ సహాయ పడుతుందని తెలిపారు. నిమజ్జనం వద్ద సీసీ కెమెరాలతో అన్ని శాఖల సమన్వయంతో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజున, రూట్ ప్లాన్ తయారుచేయాలని, షెడ్యూల్ ప్రకారం నిమజ్జనం త్వరితగతిన పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని, పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, స్తంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తా..

ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

సుజాతనగర్, ఆగస్టు 30: అన్ని ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. భద్రాద్రి జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని సర్వారం, సింగభూపాలెం, రాఘవాపురం, సుజాతనగర్‌లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు వంద కుటుంబాలు ఎంపీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపుడి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అందరికీ అండగా ఉంటానని, అన్ని ప్రాంతాల అభివృద్ధికి సహకరిస్తానని అభయం ఇచ్చారు. తన పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల అభివృద్ధి నా బాధ్యత అన్నారు. జిల్లాలో సింగరేణి, కేంద్రీయ పరిశ్రమలు ఉన్నందున ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆవశ్యకత ఉందని, ఈ విషయమై ఇప్పటికే గత ఫైల్‌ని కదిలించానని తెలిపారు. రైల్వేకు సంబంధించిన కీలక అంశాలను కూడా సంబంధితశాఖ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమం ఉన్నా తాను తప్పక హాజరవుతానని, నిరంతరం అందుబాటులో ఉంటానని, పార్టీ శ్రేణులు నన్ను నేరుగా వచ్చి కలవవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతలపుడి రాజశేఖర్, నాయకులు రాంబాబు, రాము, నాగేశ్వర రావు, మోహన్‌రావు, నాగార్జున, మడిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల

మధిర, ఆగస్టు 30: మధిర నియోజకవర్గంలో విద్యార్థులకు ఇంటర్‌నేషన్ స్థాయి విద్య అందించేందుకు ఒకేచోట పాఠశాలల ఏర్పాటుకు ప్రస్తుతం మండలాల్లో వున్న పాఠశాలల సాధ్యాసాధ్యాలను రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరు మురళి పరిశీలించారు. శుక్రవారం మధిర వచ్చిన ఆయన డిప్యూటీ సీఎం భట్టి క్యాంపు ఆఫీసులో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంఈవోలుతో సమావేశమయ్యారు. మండలాల్లో పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు, పాఠశాలల స్థితిగతులు ఆయా మండలాల ఎంఈవోలు, రిసోర్స్ పర్సన్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో ఉన్న భవనాలు, ఆవరణ సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అనధికారిక పర్యటనలో వచ్చినట్టు మళ్లీ అధికారికంగా వస్తామని అప్పుడు పాఠశాలలను పరిశీలిస్తానని, పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని విద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు నిర్ణయించిందని, మధిర, కొడంగల్ నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా చేపడుతున్నట్లు వివరించారు. అందుకు అవసరమైన స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయని విద్యాశాఖాధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్ శర్మ, మధిర ఎంఈవో వై.ప్రభాకర్, ఐదు మండలాల ఎంఈవోలు, ఆర్‌పీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆకునూరు మురళి

మానసిక ఉల్లాసానికి క్రీడా పోటీలు

పోలీసు కమిషనర్ సునిల్‌దత్

ఖమ్మంక్రైం, ఆగస్టు30: క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాని కి దోహదం చేస్తాయని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అన్నారు. నగరంలోని పరేడ్ మైదానంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు రెండురోజుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ క్రీడాకారులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జెండా ఊపి క్రీడలను ప్రారభించి బెలూన్లను ఎగురవేశారు. వాలీబాల్, క్రికెట్ క్రీడాకారులతో కలిసి సీపీ కొద్దిసేపు ఆటలు ఆడారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ 70శాతం శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్న 263మంది సివిల్, ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లను అభినందించారు. శిక్షణలో భాగంగా నిత్యం ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణలోనిమగ్నమైన సిబ్బందికి మానసిక ప్రశాంతత కోసం ఈస్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్, ఏడీసీపీ నరేష్‌కుమార్, ఏఆర్‌ఏడీసీపీ విజయ్‌బాబు, ఏసీపీలు రవి, నరసయ్య, ఆర్ఐ అప్పలనాయుడు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.


వాలీబాల్ ఆడుతున్న సీపీ

పుష్పాంజలి అందుకొనుమా..

12 రకాలపుష్పాలతో లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

భద్రాచలం, ఆగస్టు 30: గులాబీలు, చామంతులు, విరజాజులు, సన్నజాజులు, కనకాంబరాలు, మల్లెలు ఇలా వివిధ రకాల పుష్పాలతో అధినాయకగా పేరొందిన లక్ష్మీతాయారు అమ్మవారిని కొలిచిన వేళ ఇది. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం ఒక వైపు వేద పండితుల మంత్రోచ్చారణలు, అర్చకస్వాముల ఉపచారాలతో రామాలయ ప్రాంగణంలోని నిత్య కల్యాణ మండపం వేదిక శ్రావణశోభలతో వెలుగొందింది. లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైన వారం శుక్రవారం.. శ్రావణ శుక్రవారం అమ్మవారిని అర్చించడం వలన విశేష ఫలితాలను పొందవచ్చునని ధర్మశాస్త్రం చెబుతున్నమాట. దీంతో భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి కొలువుదీరిన చోట లక్ష్మీతాయారు అమ్మవారికి భక్తి ప్రపత్తులతో పుష్పార్చన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులను, మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ మూర్తులను మేళతాళాలతో నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సమయంలో ప్రత్యేకంగా తెప్పించిన 12 రకాల 24 కిలోల పుష్పాలతో ఈ పూజా కార్యక్రమాన్ని ఆద్యంతం ఎంతో భక్తి భావనతో నిర్వహించారు. మల్లెలు, గులాబీలు, విరజాజులు, చామంతులు తదితర పూలతో అమ్మవారి పుష్పార్చనను నిర్వహించారు.


పుష్పాలతో పూజ నిర్వహిస్తున్న అర్చకులు

భాగవత సప్తాహానికి పూర్ణాహుతి

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన శ్రీమద్భాగవత నవమ సప్తాహం కు పూర్ణాహుతిని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చిత్రకూట మండపంలో ఈ నెల 23న శ్రీమద్భాగవత నవమ సప్తాహ మహోత్సవం ప్రారంభమైంది. వారం రోజుల పాటు భాగవత సప్తాహాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు.

ఇద్దరు వైదిక సిబ్బందికి అర్చకులుగా ఉద్యోగ ఉన్నతి

భద్రాచలం ఆగస్టు 30: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఇద్దరు వైదిక సిబ్బందికి అర్చకులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అలయంలో పరిచారకులుగా విధులు నిర్వహిస్తున్న కలకోట పవన్ కుమారాచార్యులు , పొడిచేటి శేష అచ్యుత్ కుమారాచార్యులును ఆలయ అర్చకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం నిత్య కళ్యాణ మండప వేదిక వద్ద వారికి ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వుల కాపీని వారికి లాంచనంగా ఈవో రమాదేవి అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతి పొందిన ఇరువురు వైదిక సిబ్బందిని దేవస్థానం అధికారులు ఉద్యోగులు అభినందించారు.

రేపటి నుంచి రాష్ట్రీయ పోషణ్ మాస వారోత్సవాలు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఆగస్టు 30: మాతా శిశు మరణాలను తగ్గించటానికి ప్రతి ఏడాది మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1 నుంచి నెల రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహర మాసోత్సవాలను నిర్వహిస్తారు. సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరం. ఈ మాసోత్సవాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్ అధికారులు గర్భిణులు, బాలింతలు, 3 సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారం వలన కలిగే లాభాలను వివరించి, పౌష్టికాహార లోపాలాను నివారించేందుకు తీసుకోవాల్సిన అంశాలను వివరిస్తారు. 2వ తేదీ నుంచి రోజువారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. మొత్తం నాలుగు వారలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమ పాఠశాలలో పీవో తనిఖీ

విద్యార్థుకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచన


విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, ఆగస్టు3: భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, వారి ఆరోగ్యం పట్ల హెచ్ఎంలు శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈక్రమంలోనే పీవో విద్యార్థినులకు వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా. లేదా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కావడంతో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసకోవాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న జీపీఎస్ పాఠశాలను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రారంభించిన పనులు బాధ్యతతో పూర్తి చేయడంతో ఆ కమిటీలను అభినందిస్తున్నట్లు పీవో రాహుల్ తెలిపారు.

గిరిజన విద్యార్థులకు ఐటీసీ చేయూత

భద్రాచలం గిరిజన గురుకులం చదవి ఐఐటీ, నీట్ స్పోర్ట్స్‌లో రాణిస్తున్న పది మంది బాలికలకు ఐటీసీ ఒక్కొక్కరిక రూ.25వేల చొప్పున సాయం అందించింది ఐటీడీఏ పీవో రాహుల్ చేతులు మీదుగా రూ నగదుకు సంబందిత చెక్కును బాలికల తల్లిదండ్రులకు అందజేశారు. ఈసందర్భంగా పీవో మాట్లాడారు. విద్యార్థులు పట్టుదల, కృషితో ఉన్నత శిబిరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి నాగార్జునరావు, భద్రాచలం గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ ఎస్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి నిరంతర కృషి

డీసీసీబీ చైర్మన్ దొండపాటి

నేలకొండపల్లి, ఆగస్టు30: రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని, రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్నదని ఖమ్మం డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. పైనంపల్లి సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రుణమాఫీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో దొండపాటి పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీని చేస్తున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్యంగా రైతులకిచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. రైతు రుణమాఫీపై కొంత మంది అసత్య, గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని అటువంటి ప్రచారాలను రైతులు నమ్మవద్దన్నారు. రుణాలున్న ప్రతి రైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రైతుల సంక్షేమానికి గతంలో ఏ ప్రభుత్వం కేటాయించనన్ని నిధులను కేటాయించిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనన్నది గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు, డీసీసీబీ నేలకొండపల్లి మేనేజర్ హిమ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఉసిరికాయల లక్ష్మయ్య, యడవల్లి సైదులు, కుక్కల సామేలు, సీతఃఓ జగదీష్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


రుణ పత్రాలను అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు

క్రైం సమాచారం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి



సాయి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క

పినపాక/దమ్మపేట/పాల్వంచ, ఆగస్టు 30: ద్విచక్రవాహనంపై వస్తూ యువకుడు మృతి చెందిన ఘటన పినపాక మండలం జానంపేట గ్రామంలో ప్రధాన రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జానంపేట గ్రామానికి చెందిన కట్టం సాయి (22) యువకుడు తన ద్విచక్రవాహనంపై జానంపేట నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో బైక్ అదుపు తప్పి పడిపోయాడు. ప్రమాదంలో యువకుడు సాయికి తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108కి సమాచారం ఇచ్చి మణుగూరు ఆసుపత్రికి తరలించేలోపే సాయి మృతి చెందినట్లు మణుగూరు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి సీతక్క నివాళి

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సాయి మంత్రి సీతక్కకు వీరాభిమాని కావడంతో మంత్రి వరంగల్ నుంచి హుటాహుటిన మణుగూరు ఆసుపత్రికి వచ్చారు. సాయి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబానికి ఆసరాగ ఉంటానని హామీ ఇచ్చారు.

ట్రాలీ ఢీ కొని ఒకరు..

●దమ్మపేట: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. మండలంలోని గండుగులపల్లికి చెందిన కొత్తగుళ్ల రామారావు(37) తన అత్తమామలు రామకృష్ణ, రమణతో కలిసి వారి స్వగ్రామం మల్కారం ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మల్కారం పొలిమేరల్లో అతివేగంగా వస్తున్న ట్రాలీ ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో రామారావు తలభాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. రామకృష్ణ, రమణలకు స్వల్పంగా గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన రామారావును చికిత్స కోసం సత్తుపల్లి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. పోలీసులు వివరాలు సేకరించారు.

● పాల్వంచ: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై పాల్వంచ టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బొల్లోరిగూడెంలో నివాసముంటున్న బోగా రవికుమార్(32) స్థానికంగా ఇటుకల ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం పని ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా కిన్నెరసాని రోడ్డులో వెళ్తున్న అతని వాహనాన్ని ఫారెస్ట్ ఆఫీస్ రోడ్డు నుంచి అకస్మాత్తుగా వచ్చిన వ్యక్తి తన వాహనంతో అతి వేగంగా ఢీ కొట్టడంతో రవికుమార్ రోడ్డుపై పడిపోయాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు గమనించి అతనిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆ తరువాత హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి అన్న శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ సుమన్ తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య..

పాల్వంచ, ఆగస్టు 30: అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పాల్వంచ టౌన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో నివాసముంటున్న ఆలశ్యం ప్రశాంత్ (35) స్థానికంగా ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తున్నాడు. అతను తరచూ తలనొప్పితో బాధపడుతుండేవాడు. తలనొప్పిని భరించలేక గురువారం ఉదయం ఇంట్లో పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన అతని స్నేహితుడు ప్రశాంత్ భార్య భవ్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించి హుటాహుటిన అతనిని ఖమ్మం అసుపత్రికి తరలించాడు. శుక్రవారం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి భార్య భవ్య తన భర్త మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ సుమన్ తెలిపారు.

తన భార్యతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని.. తండ్రిని చంపిన కొడుకు

● అనుమానాస్పద మృతి కేసును చేదించిన పాల్వంచ పోలీసులు..



వివరాలు వెల్లడిస్తున్న సీఐ వినయ్‌కుమార్

పాల్వంచ, ఆగస్టు 30: అనుమానాస్పద మృతి కేసును పాల్వంచ టౌన్ పోలీసులు శుక్రవారం చేధించి నిందితుడిని మీడియా ముందు హాజరుపరిచారు. పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ కథనం ప్రకారం పాల్వంచ పట్టణ పరిధిలోని శేఖరం బంజరకు చెందిన బోడా రాందాస్(47)తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో సోమవారం మృతి చెందాడు. తన తండ్రి మృతిపై అనుమనాలు ఉన్నాయని మృతుడి కుమార్తె వాంకుడోతు ఉమాదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అందులో భాగంగా పోలీసులు మృతుడి కుమారుడు బోడా చంటిని అనుమానించి విచారించారు. దీంతో తన తండ్రి బోడా రాందాస్ తన భార్యతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కక్షతో తానే తన తండ్రిని హత్య చేసినట్లుగా చంటి పోలీసుల ఎదుట అంగీకరించాడు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు పాల్వంచ సీఐ వినయ్ కుమార్ తెలిపారు.

జల్సాలకు అలవాటుపడి కటకటాలపాలు

●చోరీలకు పాల్పడుతున్న 11 మంది ముఠా అరెస్టు

●వివరాలు వెల్లడించిన కల్లూరు ఏసీపీ రఘు



పోలీసులు స్వాదీనం చేసుకున్న మోటర్లు

పెనుబల్లి, ఆగస్టు 30: కష్టపడకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో దొంగతనాలైతే డబ్బులు బాగా వస్తాయని భావించి ఒకే గ్రామానికి చెందిన తొమ్మిదిమంది దొంగలు మోటర్లను చోరీ చేసి వీఎంబంజర్ పోలీసులకు పట్టుబడ్డారు. వారు చేసిన దొంగతనాలపై కల్లూరు ఏసీపీ రఘు, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని సూరయ్యబంజర్ గ్రామానికి చెందిన కేలోత్ రవి, కొర్రా బిచ్చానాయక్, కేలోత్ టక్రేయ, కేలోతు శ్రీహరి, భూక్యా గోపాలస్వామి, వాంకుడోతు గోపాలకృష్ణ, భూక్యా రవీంద్రబాబు, ఇస్లావత్ తెల్లయ్య, వాంకుడోతు ఉపేంద్ర ఉన్నారు. వీరుకాక ఇద్దరు మైనర్లు ఉన్నారు. వీరిలో కేలోత్ రవి, కొర్రా బిచ్చానాయక్ గ్రామంలో విలాసవంతంగా తిరుగుతుం డటంతో గమనించి గ్రామానికి చెందిన కొంతమంది మీకు డబ్బులు ఎక్కడివి అని అడుగగా దొంగతనాలు చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నామని చెప్పారు. మీతోపాటు మమ్మల్ని కూడా కలుపుకోమని చెప్పగా అందరూ కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరు పెనుబల్లి మండలంతోపాటు వేంసూరు మండలంలోని రాజుగూడెం గ్రామంలోని పంటకాల్వలపై ఉన్న మోటర్లు, విద్యుత్ కేబుల్ వైర్లు, ఫోన్ సిగ్నల్ టవర్లు, ట్రాక్టర్ ఇంజన్లను దొంగతనం చేసి పంచుకొని సామన్లు అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. శుక్రవారం కల్లూరు వైపు వెళ్తుండగా హెచ్‌పీ పెట్రోల్‌బంకు వద్ద ఎస్ఐ వెంకటేష్ అనుమానించి విచారించగా వీరు గతంలో చోరీ చేసిన సొత్తును కొనుగోలు చేసినవారు భూక్యా వాల్యా, బాణోతు రామకృష్ణ, భూక్యా బాలాజీ, గుగులోతు మురళీకృ ష్ణను పట్టుకొని దొంతనాలకు వినియోగించిన బైక్‌తోపాటు ఎనిమిది బ్యాటరీలు, రెండు ట్రాక్టర్ టైర్లు, ఒక ట్రాక్టర్ ఇంజన్, చింతకాయను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై పెను బల్లి, వేంసూరు పోలీస్‌స్టేషన్లలో కూడా కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వీఎంబంజర్ ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రిలో ఆరు ఇసుక లారీల పట్టివేత

భద్రాచలం ఆగస్టు 30: చర్ల మండలం నుంచి హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న ఆరు ఇసుక లారీలను ఓవర్ లోడ్ ఉందనే కారణంతో తెలంగాణ మైనింగ్ ఏడీ దినేష్ కుమార్ పట్టుకున్నారు. శుక్రవారం సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీ చేస్తున్న సమయంలో భద్రాచలం గోదావరి వారధి వద్ద ఆరు లారీలు ఓవర్ లోడ్ తో వెళుతున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో పట్టుకున్న లారీలను భద్రాచలం ఆర్టీసీ డిపో ప్రాంగణంకు తరలించినట్లు మైనింగ్ ఏడీ దినేష్ కుమార్ విలేకరులకు తెలిపారు.

మధిరకు ఓ హైడ్రా కావాలి

- భారీగా రోడ్లు, నాలాల ఆక్రమణ
- శ్మశాన వాటిలను వదలని కబ్జాదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- మేల్కొనకపోతే భారీ మూల్యం తప్పదని పట్టణవాసుల ఆందోళన

మధిరటౌన్, ఆగస్టు 30: మధిరలో ఆక్రమణలు తొలగించాలంటే ఇక్కడ అధికారుల వల్ల కాదు కానీ హైదరాబాద్ తరహా మధిర కు కూడా ఒక హైడ్రా లాంటి వ్యవస్థ వస్తే తప్ప సాధ్యం కాదని ఇటీవల మధిరలో ఏ సెంటర్ లో చూసినా ప్రజలు ఇదే విషయాన్ని చర్చించుకుంటున్నారు. మధిర మెయిన్‌రోడ్డులో రోడ్డు 60 అడుగుల వెడల్పుతో ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు దాటిన తరువాత 60 అడుగులు ఉండాల్సిన రోడ్డు 40 అడుగులకు కుచించుకు పోయింది. భవన యజమానులు రెండు వైపులా తలా పది అడుగుల మేర రోడ్డు మీదకు వచ్చి భవనాలు నిర్మించుకున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే మునిసిపల్ రోడ్డు ఆక్రమణకు గురైంది. ఏ ఒక్క అధికారి కాని, ప్రజాప్రతినిధి కాని ఆక్రమణల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. మధిర సుందరయ్య నగర్ చౌరస్తా నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి గుండా వేళ్లే నాలా ఒకప్పుడు 20 అడుగులు వెడల్పుతో ఉండేదని నేడు అది ఐదు అడుగులకు కుంచించుకు పోయిందని పట్టణవాసులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. అసలు ఆ కొద్దిగ కూడా లేకుండా ఒకరు ఆక్రమించితే గత సంవత్సరం కురిసిన వర్షాలకు ఇళ్లలోకి నీరు రావడంతో మునిసిపల్ అధికారలు భారీ బందోబస్తుతో ఆ ఐదు అడుగులు తొలగించారు. అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అతిపెద్ద నాళాను ఆనుకొని భవనాలు నిర్మిస్తే మరికొందరు ఏకంగా నాలా మీదకు స్లాబ్ వేసి మూడు అంతస్తుల వాణిజ్య సముదాయాన్ని నిర్మించారు. మధిర శివాలయం వద్ద ఉన్న హిందూ శ్మశాన వాటికకు 10ఎకరాల26 సెంట్లు భూమి ఉంది, ఈ స్మశానానికి చెందిన స్థలాన్ని దాదాపు రెండు ఎకరాల మేర ఆక్రమించి పలువురు భవనాలు నిర్మించారు. దీనిపై శ్మశాన వాటిక పరిరక్షణ సమితిగా కమిటీ ఏర్పడి పోరాటం చేస్తే జిల్లా సర్వేయర్ సర్వే చేయించి 2ఎకరాలు ఆక్రమణకు గురైందని హద్దులు నిర్ధారించినా ఎవరు కూడా తొలగించే సాహసం చేయలేదు. ఎన్నెస్పీ కాలువను ఆక్రమించి కళ్యాణ మండపంతో పాటు పలు భవనాలు నిర్మించగా విజయవాడ రోడ్డులోని దాదాపు వంద అడుగులు ఉన్న డొంకను 60 అడుగుల మేర ఆక్రమించి పలు వాణిజ్య సముదాయాలు నిర్మించారు. మధిరలోని వైరా రోడ్డు లో ఉన్న అత్యంత విలువైన డీసీఎంఎస్ స్థలాన్ని కూడా కొందరు ఆక్రమించే ప్రయత్నం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటి పక్కనే ఉన్న పార్కు స్థలాన్ని దాదాపు 8సంవత్సరాల క్రితమే కొంత మేర ఆక్రమించి అపార్టుమెంట్ నిర్మించినా పట్టించుకున్న నాదుడే లేడు. ఇటువంటి ఆక్రమణలు తొలగించాలంటే మధిర కు కూడా హైడ్రా లాంటి వ్యవస్థ వస్తే తప్ప సాధ్యం కాదని కలెక్టర్ దీనిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు

మేల్కొనకపోతే భవిష్యత్తు ప్రశ్నార్ధకమే..
బెజవాడ రవి, సీపీఐ నాయకుడు



మధిరలో నాలాల ఆక్రమణ, రోడ్ల ఆక్రమణ, శ్మశాన స్థలాలు ఆక్రమణపై ఎన్ని పోరాటాలు చేసినా తొలగించలేదు. ఇప్పటికైనా అధికారులు మేలుకోకపోతే భవిష్యత్తు ప్రశ్నార్ధకం అవుతుంది. రోడ్ల వెంబడి ఉన్న చిరు వ్యాపా రుల బడ్డీలు తొలగించారు. రూ. కోట్ల విలువ చేసే రోడ్డు ఆక్రమిస్తే చర్యలు లేవు వీటిపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క దృష్టి సారించాలి.

తొలగింపునకు సిద్దమే..
కోనా జగదీష్, మెయిన్ రోడ్డు భవన యజమాని



మధిర మెయిన్ రోడ్డు ఇరుకుగా ఉండటంతో వ్యాపారాలు కూడా సరిగా లేవు పార్కింగ్‌కు కూడా చాలా ఇబ్బందిగా ఉంది. కొనుగోలు దారులు షాపుల ముందు బండ్లు పెడితే పోలీసులు వచ్చి కేసులు రాస్తున్నారు. మధిరలో ఉన్న రోడ్ల ఆక్రమణ తొలగిస్తే చాలు. మధిరకు ఏ రింగ్ రోడ్డు అవసరం లేదు. రోడ్డు వెడల్పుగా ఉంటే ఉన్న ఆస్తికి విలువ పెరుగుతుంది రోడ్డు విస్తరణకు నేను సహకరిస్తాను.



మధిర మెయిన్ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు

ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలి

- పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ధర్నా

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 30: నెలల తరబడి శానిటేషన్ సమస్య, బిల్డింగ్ నాలుగు వైపులా పైపుల లీకుతో.. గోడల నిండా వ్యర్ధాలు కారుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటము ఆడుతున్నారని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణి, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు మందా సురేష్ విమర్శించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఎదుట ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్), ప్రగతిశీల మహిళా సంఘం(పీవోఎల్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఆరోగ్య కేంద్రం అయినా ప్రభుత్వ హాస్పిటల్ మాత శిశు ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ నాలుగు వైపులా శానిటరీ పైపులు బ్లాక్ అయి, లీకులతో వ్యర్థం గోడల నిండా కారుతున్నాయని లేబర్ రూమ్ నుంచి మొదలుకొని ఆపరేషన్ థియేటర్, ఫ్లోర్లలో బాత్రూంలు మొత్తం బ్లాక్ అయి కంపు కొడుతున్నాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన తట్టుకోలేక మెయిన్ గెట్ మూత వేసారే తప్ప బాగుచేయాలనే ఆలోచన రాలేదన్నారు.

ఒపీ డాక్టర్ రూమ్ లు, పీడియాట్రిక్ విభాగలాల్లో ఉండే హ్యాండ్ వాష్ సింక్ లు కూడా లీక్ అయి చేతికి కట్లు వేసినట్టు బ్యాండెజ్ వేసారన్నారు. వేలాది మంది ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తే ఉన్న రోగాలు పోయి కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఆరోపించారు. టీ హాబ్‌లో రేడియాలజిస్ట్ లేక స్కానింగ్ కోసం ప్రైవేటు డయాగ్నస్టిక్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా పేదోళ్లకు అవసరమయ్యే పెద్ద ఆసుపత్రి మెరుగుపడటం లేదని వారు విమర్శించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆస్పత్రి సూపరిన్‌టెండెంట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి, పీవో డబ్ల్యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, జిల్లా నాయకులు చందు, నగర కార్యదర్శి రవీందర్,అశోక్, జడ మోహన్ రావు,వెంకటేశ్వర్లు, చందు, వనిత, సింధు, అంజలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

- 2364మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం
- వీరిలో 243మంది మహిళలు
- త్వరలో ఉత్తర్వులు జారీ
- సీఎండీ బలరాం వెల్లడి



కొత్తగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్. బలరాం శుక్రవారం తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్న ట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలో ఉత్తర్వులు జారీచేయాల్సిందిగా డైరెక్టర్ (పర్సనల్)కు ఆదేశాలు జారీచేశారు. 2024 సెప్టెంబర్ 1నుంచి వీరిని జనరల్ మజూర్దుర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండ ఏడాదిలో నిర్దీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారికి తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పని చేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యం ఉంటుంది.

క్రమశిక్షణతో పని చేయాలి: సీఎండీ

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లు గా ఉద్యోగోన్నతి కల్పిస్తున్నట్లు ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్. బలరాం సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పొరేట్ ఏరియాలో 25మంది, కొత్తగూడెంలో 17మంది, ఇల్లెందులో 8మంది, మణుగూరులో 21మంది, భూపాలప ల్లిలో 467మంది, రామగుండం-1 ఏరియాలో 563మంది, రామగుండం -2 ఏరియాలో 50మంది, రామ గుండం -3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655మంది, మందమర్రి ఏరియాలో 299మంది, బెల్లంపల్లిలో 9మందిని రెగ్యులరైజ్ చేయనున్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి: డీఎంహెచ్‌వో

- ఆసుపత్రులు, రక్తపరీక్ష కేంద్రాలను తనిఖీ
- రెండు డయాగ్నస్టిక్ సెంటర్లు, ఓ ఆపరేషన్ థియేటర్ సీజ్

మణుగూరు, ఆగస్టు 30: మణుగూరు పట్టణంలోని పలు ప్రవేటు ఆసుపత్రులను, రక్త పరీక్షా కేంద్రాలను జిల్లా వైద్యశాఖాధికారి భాస్కర్ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పలువురు వైద్యులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్త పరీక్షా కేంద్రాల నిర్వహణ జరగాలని సూచించారు. కానీ కొందరు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ రక్త పరీక్షల కేంద్రాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. రెండు రక్త పరీక్షా కేంద్రాలను ఆపరేషన్ థియేటర్‌ను సీజ్ చేశామని డీఎంహెచ్‌వో వివరించారు. పట్టణంలోని ప్రగతి ల్యాబ్, మాలకొండయ్య ఆసుపత్రిలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించనందున ఆపరేషన్ థియోటర్, ల్యాబ్‌ను సీజ్ చేశామని స్పష్టం చేశారు. స్ప్రింగ్ ఆసుపత్రిని తనిఖీ చేసిన తర్వాత సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలని వైద్యురాలికి సూచించామని తెలిపారు. భ్రూణహత్యలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. అదే విధంగా సాయి మమతా, సాయిరాం ఆసుపత్రుల్లో సరైన నాణ్యత ప్రమాణాలను పెంపొందించాలని ఆదేశిస్తూ షోకాజ్ నోటీసులు ఇస్తామన్నారు. ఆధే విధంగా ఆసుపత్రులకు ల్యాబ్‌లకు అనుమతి లేని వారు త్వరగా రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని లేని పక్షంలో వాటిని సీజ్ చేస్తామన్నారు.

రెన్యూవల్ పూర్తి అయిన ఆసుపత్రి, ల్యాబ్‌ల వారు వెంటనే రెన్యూవల్స్ చేసుకోని అనుమతులు పొందాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డీఐఓ డాక్టర్ బాలాజీ నాయక్, డీటీసీవో డాక్టర్ కళ్యాణ్, మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాఅధికారి డాక్టర్ శివకుమార్, డీఈఎంవో ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హైరిస్క్ ప్రాంతాలకు ప్రత్యేక బాధ్యులు

- జ్వరాల నియంత్రణకు పటిష్టమైన కార్యచరణ
- జిల్లా వైద్యాధికారి సుబ్బారావు



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాంబాబు

రఘునాథపాలెం, ఆగస్టు 30: ఏ గ్రామంలో నైనా ఐదుకు మించి జ్వరాల కేసులు నమోదు జరిగితే ఆ గ్రామాన్ని ఐ రిస్క్ గ్రామంగా గుర్తించి ప్రత్యేక వైద్య బాధ్యులను నియామకం చేయటం జరిగిందని జిల్లా వైద్యాధికారి వరికూటి సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం మంచుకొండ పీహెచ్‌సీ పరిధిలోని వీ వెంకటాయపాలెంలో డెంగీ నమోదు జరిగిన వ్యక్తి నివాసానికి వెళ్లి పారిశుధ్య పనులు, మంచినీరు వాడకం పరిశీలించారు. గ్రామంలో రోజు వారీ ఓపీ సేవల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుబ్బారావు మాట్లాడుతూ జ్వరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యచరణ చేస్తున్నామన్నారు. గ్రామాల వారీగా వైద్య ఆరోగ్య పర్యవేక్షకులను నియామకం చేశామన్నారు. మండల, గ్రామ స్థాయిలో శానిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి సోమ, శనివారాలు పారిశుద్య డ్రైవ్ చేపడుతున్నామని తెలిపారు. ఏదైనా ప్రాంతంలో డెంగీ, సీజనల్ జ్వరాలు నమోదు జరిగితే ప్రత్యేక వైద్య బృందాలను పంపి జ్వరాల అదుపులోకి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కాళ్లు, కీళ్ల వాపులపై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అనవసరంగా ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళ్లి డబ్బులు వ్యయం చేసుకోవద్దని సలహా ఇచ్చారు. వైద్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీనివాసరావు, ఏఎన్ఎం మేడా పుష్పావతి, హెల్త్ అసిస్టెంట్ కృష్ణయ్య పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

- మంత్రి తుమ్మలకు ఏఐపీకేఎస్ వినతి
- రూ.2లక్షల రుణమాఫీ అర్హులందరికీ చేయాలని డిమాండ్



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐపీకేఎస్ నాయకులు

కొత్తగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావుని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చాలని వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా, పంటల బీమా, రైతు బీమా పథకాలను ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి అమలు చేయాలన్నారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని, పోడు భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులం దరికి పట్టాలు ఇవ్వాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో హామీలన్ని నెరవేరుస్తామని రేవంత్‌రెడ్డి, అధినాయకత్వం, మంత్రులు ప్రకటించారు కానీ 300 రోజులు కావస్తున్న ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. రుణమాఫీకి సంబంధించి ఆగస్టు 15 కల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు కానీ రైతు ఖాతాలకు కేటాయించిన సొమ్ము తేడా ఉందని గుర్తు చేశారు. అనేక కొర్రీలతో అర్హులందరికి రుణమాఫీ జరగడం లేదని, ఇందుకు ప్రభుత్వ లోపం, బ్యాంకుల పాపం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బంది లు ఉన్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఏఐపీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ తెలం గాణ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు చిన్న చంద్రన్న, గడ్డం సదానందం ఉన్నారు.

చెత్త తరలించే విషయంలో
నిబంధనలు పాటించాలి

- డంపింగ్ యార్డు పరిశీలించిన కమిషనర్ అగస్త్య
- దుర్వాసన రాకుండా చూడాలని ఆదేశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



డంపింగ్‌యార్డ్ పరిశీలిస్తున్న నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం సంక్షేమ విభాగం, ఆగస్టు 30: ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య శుక్రవారం ఖమ్మం డంపింగ్‌యార్డును పరిశీలిం చారు. డంపింగ్ యార్డు నుంచి దుర్వాసన రావటంపై కారణమైన విషయా లను పరిశీలించారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'డంపింగ్ యా ర్డులో దు ర్వాసన' కథనంపై కమిషనర్ స్పందించారు. డంపింగ్ యార్డుకు చెత్త తరలించే విషయంలో నిబందనలు పాటించాలని పొడిచెత్తలో తడి పదార్థాలు, ఆహారపు వ్యర్థాలు కలువకుండా పారిశుధ్య వ్యర్థాలను తరలించాలని, ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్‌ను ఆదేశించారు. డంపింగ్ యార్డుకు రోడ్డు నిర్మా ణం చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్య వాహనాల డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.

డ్రై డేలో పాల్గొన్న నగరపాలక సంస్థ కమిషనర్

ఖమ్మం నగరంలోని 37, 45 డివిజన్లలో చేపట్టిన డ్రై డేలో కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు. ఉదయం 6గంటలకే రహదారి డ్రైనేజీలను పరిశీలించారు. కమర్షియల్ ప్రాంతాల్లో చెత్త సేకరణను తనిఖీలు చేశారు. వినోద థియేటర్ రోడ్డు నుంచి పోస్ట్ ఆఫీస్ రోడ్డు, పాత బస్టాండ్ రహదారి వరకు నడుచుకుంటూ వెళ్ల పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. పారిశు ధ్య కార్మికులు చెత్త తొలగించే సమయంలో కేఎంసీ ఇచ్చిన దుస్తులు, బూట్లు వినియోగించాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఓ బార్ సందు లో ప్లాస్టిక్ గ్లాసులు నిల్వలు ఉండటంతో బార్ యజమానికి రూ.2వేల జరిమాన విధించారు.

క్యాన్సర్ నిర్ధారణ శిబిరం విజయవంతం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వైరా, ఆగస్టు 30: ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, కమ్మజన సేవసమితి వైరా ఆధ్వర్యంలో హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం విజయవంతమైంది. శుక్రవారం స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కమ్మజన సేవసమితి అధ్యక్షుడు అడపా అప్పారావు ప్రారంభించారు. కమ్మజన సేవసమితి వైరా అధ్యక్షుడు చింతనిప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో అడపా అప్పారావు, కాకతీ య కమ్యూనిటీ ఫౌండేషన్ ఛైర్మన్ గూడూరు సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ ఐతే బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు పంపించి ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్సలు అందజేస్తారన్నారు. వైరా, బోనకల్, తల్లాడ, కొణిజర్ల, మధిర తదితర మండలాల నుంచి వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ.పదివేల విలువైన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెనిగండ్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు కట్టా కృష్ణార్జున్‌రావు, బొంతు సమత, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రవణకుమారి, డాక్టర్ సులోచనారాణి, డాక్టర్ రవిశంకర్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణలు

దుమ్ముగూడెం, ఆగస్టు 30: ఎర్రబోరు అగ్నిప్రమాద బాధితుడు పర్శిక కిరణ్ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం నిత్యావసరాలతోపాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నిత్యావసరాలతోపాటు.. ఆర్థిక సాయాన్ని అందజేశామని తెలిపారు. సంఘటన జరగడం బాధాకరమన్నారు. అలాగే మంగువాయిబాడవ అగ్నిప్రమాద బాధితుడు పొడియం సురేష్‌కు అతడి పదవ తరగతి స్నేహితులు రూ.13,300ల నగదునందజేశారు. కార్యక్రమాల్లో రాజీవ్, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, పుల్లారావు, రంగా, వెంకట్, రాము, ఆదినారాయణ, సురేష్ స్నేహితులు రమేష్, మల్లు, మురళి, నాగరాజు, కామేష్, వీరభద్రం, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'హక్కులను వినియోగించుకోవాలి'

ఇల్లెందుటౌన్, ఆగస్టు 30: సీనియర్ సిటిజన్స్ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని ఇల్లెందు కోర్టు జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికారెడ్డి సూచించారు. శుక్రవారం పెన్షనర్స్ భవన్‌లో న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకొనే అవకాశం ఉందన్నారు. పిల్లలు ఆర్థిక స్థోమత ఉండి పోషించలేని క్రమంలో సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తి విచారణ చేసి తగిన న్యాయం చేస్తారన్నారు. అంతేకాకుండా ఇల్లెందు న్యాయసేవా సంస్థను ఆశ్రయించినట్టయితే దరఖాస్తులు స్వీకరించి ఉచిత న్యాయసేవ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, మోదుగు వీరేందర్‌రావు, రిటైర్డ్ ఎంఈవో స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ఇల్లెందుటౌన్, ఆగస్టు 30: గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఇల్లెందు డీఎస్పీ ఎన్.చంద్రభాను సూచించారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం ముందస్తు దరఖాస్తు చేయాలని, దరఖాస్తులో పూర్తి వివరాలు పొందుపర్చాలని సూచించారు. పోలీసు స్టేషన్‌లో రిజిష్ట్రేషన్ చేసుకోవాలని అనంతరం అనుమతులు జారీచేస్తామన్నారు. మండలపాలు ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల అనుమతులు విధిగా పొందాలన్నారు. మండపాల వద్ద ఎట్టిపరిస్థితుల్లో డీజేలు ఏర్పాటు చేయవద్దని, తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై మీరాపటాన్‌ఖాన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కాసాని'ని పరామర్శించిన ఎంపీ

సుజాతనగర్, ఆగస్టు 30: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో నుంచి డిశ్చార్జ్ అయి ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్న సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్యను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీరు త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగా సీతారాములు, సొసైటీ ఛైర్మన్ మండే వీర హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపడి రాజశేఖర్, సీపీఎం జిల్లా నాయకులు కున్సోత్ ధర్మా, నాయకులు కాట్రాల తిరుపతిరావు, కొండే కృష్ణ, భాస్కర్, సత్యం, చింతాల శ్రీను, నల్లగోపు పుల్లయ్య, షణ్ముఖ్, రవి, కిషన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు, ఆగస్టు 30: మణుగూరు, కరకగూడెం మండలంలో పలువురికి మంజూరి అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. దాదాపు రెండు లక్షల నలభై ఐదు వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి'

అశ్వారావుపేట, ఆగస్టు 30: ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, తహసీల్దార్ కార్యాలయాలవద్ద ధర్నా చేసారు. శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా సందర్భంగా ఆ పార్టీ నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, తీరా ఇప్పుడు ఏదో వంకలు పెడుతూ రుణమాఫీలో ఆటంకాలు కల్పిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కంగాల కల్లయ్య, కణితి జోగారావు, పోతురాజు, కొమరం పరమేష్, గోపాలరావు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాలాలు అక్రమిస్తే చర్యలు తప్పవు

కరకగూడెం, ఆగస్టు 30: ఆక్రమంగా నాలాలను అక్రమిస్తే చర్యలు తప్పవని కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నాయిగూడెం, భట్టుపల్లి, అనంతారం పంచాయితీలలో పలు చెరువులను కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలవలనాగారం పంచాయితీలో సర్వే నెంబర్ 83లోని ఊరకుంట చెరువులో 11 ఎకరాల సికాంలో సుమారు 7 నుంచి 8 మంది అక్రమంగా నాలాలు ఆక్రమించి ఇళ్ళ నిర్మాణం చేపట్టరన్నారు. భట్టుపల్లి పంచాయితీలో మట్లగూడెం చెరువు 11 ఎకరాల 35 గుంటలు సికాం ఉండగా.. ఇందులో పలువురు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతారం పంచాయితీలోని ఊరుచెరవు 26 ఎకరాల సికాం ఉండగా ఇందులో సుమారు 10 మంది ఆక్రమణ చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా నాలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ నాగ ప్రసాద్ తెలిపారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తుల పట్టివేత

దుమ్ముగూడెం, ఆగస్టు 30: ములకపాడు ప్రధాన కూడలిలో శుక్రవారం రూ.22,200ల విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను ఎస్ఐ గణేష్ పట్టుకున్నారు. ట్రాలీ వాహనంలో అక్రమంగా రవాణా అవుతున్న 560 అంబర్ ప్యాకెట్లు, వీ-1 పొగాకు పాకెట్లు 1560, జేకే నెం3320గల పొగాకు ప్యాకెట్లను పట్టుకున్నారు. రవాణాకు పయోగించిన వాహనం పాల్వంచకు చెందిన ముక్కా శశాంక్‌దిగా గుర్తించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా అమ్మవారి సారే-చీర వేడుక

అశ్వారావుపేట, ఆగస్టు 30: అశ్వారావుపేట పట్టణంలోని వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సారే-చీర కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు ముత్తా సుమాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాగంగా పట్టణానికి చెందిన సుమారు 200 మంది పైన మహిళా భక్తులు ప్రతి ఇంటి నుండి సారే-చీర, నైవేద్యాలను తయారు చేఉసకొని అమ్మవారికి సమర్పించేందుకు ఆలయం వద్దకు తెచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారికి సారెను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

సుజాతనగర్, ఆగస్టు 30: అధికారంలోకి రావడానికి రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి భానోత్ ధర్మ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సుజాతనగర్ మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ అర్హులైనందరికీ అమలుచేయాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. అదే విధంగా రైతు భరోసా, రైతు భీమా, పంటల భీమా పథకాలను అమలు చేయాలన్నారు. పంటరుణాలను వెంటనే ఇవ్వాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

వేతనాలకై ఎదురుచూపులు

మూడు నెలలుగా అందని జీతాలు

ఇబ్బందులు పడుతున్న పారిశుధ్య కార్మికులు

కుటుంబ పోషణ భారంగా మారిందంటూ ఆవేదన



చెత్తను తరలిస్తున్న పారిశుధ్య కార్మికులు (ఫైల్)

జూలూరుపాడు, ఆగస్టు 30: వేతనాలు అందక పారిశుధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం గ్రామాలలోనే ఉంటూ పారిశుధ్య కార్మికులు పనులు చేపడుతున్నా వారికి నెల నెల వేతనాలు అందించడంలో ప్రభుత్వం, పంచాయతీ అధికారులు జాప్యం చేస్తున్నారు. పంచాయతీలలో నిధులు లేవని సాకు చూపుతూ జీతాలు అందించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారడంతో అప్పుల పాలు కావాల్సి వస్తుందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని 24 పంచాయతీల పరిధిలో 81 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు.

మూడు నెలలుగా అందని వేతనాలు...

మూడు నెలల నుంచి వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వేతనాల కోసం పంచాయతీ కార్యదర్శుల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. పంచాయతీల్లో నిధులు లేవని, వేతనాలు అందించలేమని కార్యదర్శులు చెబుతుండడంతో కార్మికులు లబోదిబోమంటున్నారు. మూడు నెలలు కలిపి కార్మికులకు రూ.23 లక్షల వేతన బకాయిలను చెల్లించాల్సి ఉంది. ఎప్పుడు తమకు వేతనాలు చెల్లిస్తారోనని కార్మికులు ఎదురు చూస్తున్నారు. కొన్ని పంచాయతీలలో కార్మికులు విష జ్వరాల బారినపడి వైద్య చికిత్సలు చేయించుకునేందుకు డబ్బులు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. సకాలంలో వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన తమ ఇబ్బందులను గుర్తించి పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని వారు కోరుతున్నారు.

కాంగ్రెస్ హయాంలోనూ రాజకీయ జోక్యం



మాట్లాడుతున్న సీతారామయ్య

కొత్తగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి తీసుపోని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థపై ఆధిపత్యం చెలాయిస్తూ రాజకీయ జోక్యానికి పాల్పడుతోందని ఈ విధానం సింగరేణి సంస్థ మనుగడకు ప్రమాదకరంగా మారిందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్‌కుమార్‌లు ఆరోపించారు. శుక్రవారం యూనియన్ కేంద్ర కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు, కార్మికవాడల అభివృద్ధికి, కార్మిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించాల్సిన సీఎస్ఆర్ నిధులను దారి మళ్లించుకుంటూ సంస్థకు, కార్మికులకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగి 8 నెలలు గడుస్తున్నా గుర్తింపు ధృవపత్రం అందించడంలో యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తోందని, ధృవపత్రం జారీకి మోకాలాడ్డుతున్నది ఎవరిని ప్రశ్నించారు. మెడికల్‌బోర్డు వ్యవస్థ అవినీతికి అడ్డాగా మారిందని, రూ.6లక్షల నుంచి రూ.8లక్షల వసూలు చేస్తూ అనర్హులను అన్‌ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు. పక్షవాతానికి గురై మూడు స్టెంట్లు వేయించుకున్న ఓ కార్మికుడ్ని డబ్బులు ఇవ్వలేదని నెపంతో ఫిట్‌చేసి డబ్బులు చెల్లించిన కార్మికుడు ఆరోగ్యంగా ఉన్నా అన్‌ఫిట్ చేస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ అవినీతి అక్రమాలపై సీబీఐ, సీఐడీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మిర్యాల రంగయ్య, కె.సారయ్య, కె.వీరభద్రయ్య, వైవీ రావు, ముస్కె సమ్మయ్య, వెంకట్, రాంగోపాల్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండరెడ్ల గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30: ఆదివాసీ కొండరెడ్ల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక పథకంలో భాగంగా కొండరెడ్ల గ్రామాల్లో ఐటీడీఏ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం తిరుమలకుంట గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ నవ్య మహా అభియాన్ ఫేస్-2లో భాగంగా కార్యక్రమాన్ని అన్నిశాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 59మందికి కులధ్రువీకరణ పత్రాలు, ఆరుగురికి ఆధార్‌కార్డులు, 21 మందికి బ్యాంకు ఖాతాల పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, డీటీ రామకృష్ణ, ఐటీడీఏ డీటీ శ్రీనివాసరావు, పంచాయతీ, ఐకేపీ, ఐసీడీఎస్, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, బ్యాంకు మేనేజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా పర్ణశాల రాముడి కల్యాణం

దుమ్ముగూడెం ఆగస్టు 30: ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల రామాలయంలో శుక్రవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమంజనం, నూతన వస్త్రాలంకరణ, ఆలయ ప్రదక్షిణ, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీత యోత్రధారణ, స్వామి వారి అమ్మవారి ప్రవర్లు, మంగళాష్టకాలు తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. అర్చకులు మదన్‌మోహనాచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు, ఆలయ ఇన్‌చార్జ్ అనీల్‌కుమార్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు సామగ్రి అందజేత

భద్రాచలం ఆగస్టు 30:రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాచలంలోని నలుగురు చిరు వ్యాపారులకు రూ60వేల విలువగల తోపుడు బళ్లు, చార్జబుల్ దీపాలను ఏఎస్పీ అంకిత్‌కుమార్ శుక్రవారం అందజేశారు. జీవనోపాధి కోసం రోడ్డెక్కిన చిరు వ్యాపారులకు రోటరీక్లబ్ చేయూతనివ్వడాన్ని ఏఎస్పీ అభినందించారు. అధ్యక్షులు డాక్టర్ రమేష్‌బాబు, మాజీ గవర్నరు శంకర్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ రాఘవయ్య, కార్యదర్శి సంపత్, సభ్యులు రంగారావు, ప్రభాకర్, నాగేశ్వరావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళల ప్రదర్శన



మణుగూరు, ఆగస్టు 30: కలకత్తాలో మహిళ వైద్యురాలిపై జరిగిన దాడిని ఖండిస్తూ, మహిళలకు భద్రత రక్షణ కల్పించాలంటూ ముస్లీమ్ గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ యువతులు పట్టణంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. టీడీపీ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు. వి వాంట్ జస్టిస్ అంటూ బిగ్గరగా నినదించారు. ఈ కార్యక్రమంలో యువతులు మాట్లాడుతూ.. ఇలాంటి దాడులు హత్యలు నిరోధించేందుకు చట్టపరమైన చర్యలు కఠినంగా ఉండాలన్నారు. వైద్యురాలి మృతికి కారకులపై కఠిన చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇకపై దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిరాజ్ పాషా, రహీం పాషా, జీఐవో ముస్లీం సొదరిమణులతో పాటు సోదరులు కూడా పలువురు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

జీఎం దీక్షితులకు సన్మానం

కొత్తగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం): సింగరేణి ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జీఎం దీక్షితులు పదవీ విరమణ పొందడంతో శుక్రవారం గాంధీపథం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గాంధీపథం జిల్లా కన్వీనర్ చింతలచెర్వు గెర్షోమ్ జీఎంకు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. సింగరేణి కార్మికులు ఎలాంటి ఇబ్బందీ పడకుండా ఆయన వారికి ఎంతో సహవాసంగా ఉన్నారని అన్నారు. ఆయన పనితీరు ఎంతో నిబద్ధతతో కూడుకున్నదని అన్నారు.

కౌన్సెలింగ్ నిర్వహించకుంటే దీక్షలు

మణుగూరు, ఆగస్టు 30: మణుగూరు ఏరియాలో జనరల్ క్వార్టర్స్ కౌన్సెలింగ్ నిర్వహించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వ్యవహారించడం సరికాదని వెంటనే కౌన్సెలింగ్ ఏర్పాటు చేసి క్వార్టర్లను కేటాయించాలని లేని పక్షంలో జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని ఏరియా టీబీజీకేఎస్ నాయకులు వెంకట్ శుక్రవారం తెలిపారు. ఏడు నెలల క్రితం కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారని ఆ తర్వాత ఈ విషయాన్ని మరిచారని ఆరోపించారు. దాదాపు వంద క్వార్టర్లు ఖాళీగా ఉన్నా అధికారులు కార్మికులను ఇబ్బందులు పాలు చేసే విధంగా వ్యహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు.

సింగరేణి సమస్యలపై ఎంపీకి వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొత్తగూడెం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలో ఒక ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు, ఒక అండర్‌గ్రౌండ్ మైన్ మూతపడిందని, కొత్త బొగ్గుబావులు లేక ఇక్కడ పని చేసి ఉద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ తెలిపారు. కొత్తబొగ్గుబావులు ఏర్పాటుచేస్తే ఇక్కడ పని చేసే ఉద్యోగులకు ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందని అలాగే వారి మీద ఆధారపడిన ఎన్నో కుటుంబాలకు వెసులుబాటు ఉంటుందని, సింగరేణి సంస్థను నమ్ముకుని ఎన్నో కుటుంబాలు ఇక్కడ జీవిస్తున్నాయని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలను దృష్టిలో పెట్టుకుని కొత్తబావులు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టును కేటా యించాలని కోరారు. కొత్తగూడెంలో నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఏరియాలో ట్రైనింగ్ సెంటరు ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి మీదుగా కొవ్వూరు వరకు రైల్వేలైన్ ఏర్పాటుచేయాలని, రైల్వేలైన్ ద్వారా రాష్ట్రంలో సత్సంబంధాలు ఏర్పడి ప్రజల రాకపోకలతో వ్యాపార లావాదేవీలు పెరిగి రాష్ట్రానికి ఆదాయంతోపాటు సొంతంగా వ్యాపారం చేసుకునే వారికి సదావకావం ఉంటుందని, అలాగే సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరంలో ఒక బ్యాంకు ఏర్పాటుచేయాలని కోరారు.

హామీలను నెరవేర్చాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న నాయకులు

జూలూరుపాడు, ఆగస్టు 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ గురువారం మండలంలోని పాపకొల్లు రైతువేదిక వద్ద అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఏఓ దీపక్ ఆనంద్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బాణోత్ ధర్మా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావులు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలను ఇచ్చి వాటిని నేరవేర్చకుండా రైతులను మోసం చేయటం తగదన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల సిద్దు, తోటకూరి నరేష్, నాగేశ్వరరావు, జగదీష్, చంద్రబాబు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

చుంచుపల్లి, ఆగస్టు 30: సీఎం రిలీఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి విద్యానగర్‌లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అధిష్టానం ఆదేశాలనుసారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో ఎంపీ పాల్గొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్ళ మురళీ, కోనేరు చిన్ని, తోట దేవిప్రసన్న, కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి, నాయకులు బోడా గణేష్, హన్మంత్‌రావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా చూడండి

పాల్వంచ టౌన్, ఆగస్టు 30: పట్టణ పరిధిలోని ఇంటి పరిసరాల్లో మురికి నీటి గుంతలు, నీటి తొట్టెలు, ఖాళీ కొబ్బరిబొండాలు, టైర్లు వాటిలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని శానిటరి ఇన్‌స్పెక్టర్ కేవీ. లక్ష్మణరావు కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా పలు టైర్ల కొట్లు, ఇంటి పరిసరాల్లో ఖాళీగాఉన్న నీటి తొట్టెల్లో తదితర వాటిల్లో చేరి ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వల వద్ద దోమల వ్యాప్తి చెంది దోమకాటుతో అనేక వ్యాధులు ప్రబలుతాయని, నీటి నిల్వ లేకుండ చూసుకోవాలని స్థానికులకు అవగాహన కల్పించారు.

ర్యాగింగ్‌కు పాల్పడి భవిష్యత్ పాడుచేసుకోవద్దు

అశ్వారావుపేట, ఆగస్టు 30: విద్యార్థులు ర్యాగింగ్ చేసి తమ భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సీఐ కరుణాకర్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ పాల్పడటంవల్ల ఏర్పడే నష్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన సీఐ మాట్లాడుతూ ర్యాగింగ్‌వల్ల మనస్థాపానికి గురై అనేక మంది విద్యార్థులు తనవు చాలిస్తున్నారని, ఇది అతి పెద్ద నేరమన్నారు. ర్యాగింగ్ పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, కేసులు నమోదు అయితే విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవడమే అవుతుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడినవారిపై ఏ విధమైన చర్యలు ఉంటాయి, ఏ సెక్షన్‌ల ప్రకారం కేసులు నమోదు అవుతాయో వివరించారు. సీనియర్లు, జూనియర్లు అనే బేధం లేకుండా అందరూ స్నేహపూర్వ వాతావరణంలో మెలగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివవరామకృష్ణ, కళాశాల ప్రొఫెసర్లు డా హేమంత్‌కుమార్, మదుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగాంజలి పాల్గొన్నారు.

పీవోడబ్ల్యు రాష్ట్ర సభలను విజయవంతం చేయాలి

ఇల్లెందు టౌన్, ఆగస్టు 30 : ప్రగతిశీ మహిళ సంఘం (పీవోడబ్ల్యు) రాష్ట్ర మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర నాయకురాలు వై. జానకి తెలిపారు. శుక్రవారం మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఇల్లెందు పట్టణంలో అరుణోదయకళాకారులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం దశాబ్దాల కాలం నుంచి పీవోడబ్ల్యు పని చేస్తుందని వివరించారు. ఈ మహాసభల్లో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించడం కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

షరతులు లేకుండా రుణమాఫీ అమలుచేయాలి

ఇల్లెందు టౌన్, ఆగస్టు 30 : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ వర్తింపచేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రా వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఎవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎడీఎ లాల్‌చంద్‌కు వినతిపత్రం అందచేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసిందని కానీ 300 రోజులు గడిచిన గ్యారెంటీలు అమలు లేదన్నారు. రైతుభీమా, రైతుభరోసా పథకాలను అమలు చేయకుండ నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

పర్ణశాలలో భూ సేకరణ గ్రామసభ

దుమ్ముగూడెం, ఆగస్టు 30: పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీఓ దామోదరావు గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ పరిహారం పంపిణీ కోసం సీతానగరం, నారాయణపురం రెవిన్యూ గ్రామాలకు చెందిన 22 మంది రైతుల పేర్లు చదివి వినిపించి, అభ్యంతరాలుంటే తెలపాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు రూ.8లక్షల పరిహారం ఇస్తుండగా, పెంచే అవకాశం ఏమైనా ఉందా అని రైతులు ప్రశ్నించగా ఆర్డీవో లేదని తెలిపారు. తహసీల్దార్ ఎంఅశోక్‌కుమార్, ఆర్ఐ లక్ష్మయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

దుమ్ముగూడెం, ఆగస్టు 30: దుమ్ముగూడెం పీహెచ్‌సీని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య శుక్రవారం సందర్శించారు. వ్యాధిగ్రస్తులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి పుల్లారెడ్డికు సూచించారు. గ్రామపంచాయతీల్లో పారిశుద్యంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఎంపీడీఓకు సూచించారు. అనారోగ్యం బారిన పడిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భైరెడ్డి సీతారామారావును పరామర్శించారు. దుమ్ముగూడెం ముత్యాలమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గాప్రసాద్, రవికుమార్, వినీల్, అబ్బులు, స్వామి, అప్పలరెడ్డి, సూర్య చంద్రరావు, శ్రీనివాసు, సందీప్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.